ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
వరంగల్ ఉమ్మడి జిల్లా
గురువారం 1 మే 2025

సరస్వతీ పుష్కరాల ప్రారంభోత్సవానికి సీఎం రాక!

- హాజరవనున్న నలుగురు మంత్రులు, పలువురు స్వామీజీలు
- ఈనెల 15నుంచి కాళేశ్వరంలో సంరంభం



మహదేవపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మూడు రాష్ట్రాల సరిహద్దులో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు సరస్వతీ పుష్కరాలు జరగనున్నాయి. రాష్ట్రంలో సరస్వతీ పుష్కరాలు జరిగే ఏకైక ప్రాంతం కావడంతో ఇక్కడి పవిత్ర త్రివేణి సంగమం వద్ద పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో 15వతేదీన జరిగే ప్రారంభ కార్యక్రమాలు, పూజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నలుగురు మంత్రులతో పాటు పలువురు స్వామీజీలు హాజరుకానున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే ఓ స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు.

ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి
పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు
అభినందనలు తెలిపిన చైర్మన్ వరదారెడ్డి
6

వేసవిలో మూత్రపిండాల ఆరోగ్యంపై..



నేడు 'ఆంధ్రజ్యోతి' ఫోన్ ఇన్

సంప్రదించాల్సిన సమయం :
ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు

ఫోన్ నెంబరు:
70938 47967

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : వేసవి సమయంలో చాలామంది శరీరంలో నీటి శాతం తగ్గుదల (డీ హైడ్రేషన్)తో బాధపడుతుంటారు. ప్రస్తుతం ఎండవేడిమి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. చాలామందిలో మూత్రపిండాలకు రక్త ప్రసరణ తగ్గుతుండటం కనిపిస్తుండగా.. ఇది మూత్రపిండాలు పాక్షికంగా గానీ, పూర్తిగా గానీ క్షీణించడానికి దారితీస్తుంది. ప్రధానంగా కిడ్నీలో రాళ్లు, మూత్ర నాళాల శ్లేష్మ పొరల్లో ఇన్ఫెక్షన్లు లాంటివి సంభవిస్తాయి. ఈ క్రమంలో ఎండల వేళ మూత్రపిండాల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' గురువారం కేఎంసీ, ఎంజీఎం యూరాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భైరం రణధీర్‌తో ఫోన్‌ఇన్ నిర్వహిస్తోంది. ప్రజలు ఈ ఫోన్‌ఇన్ ద్వారా డాక్టర్ రణధీర్‌ను సంప్రదించి వేసవిలో మూత్రపిండాల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఇతరత్రా కిడ్నీ సమస్యల గురించి తెలుసుకోవచ్చు.



రాములోరి రథానికి స్వాగతం పలుకుతున్న భక్తులు

రాములోరి రథయాత్రకు ఘన స్వాగతం

డోర్నకల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో అయోధ్య నుంచి బయలు దేరిన శ్రీసీతారామ చంద్రస్వామి రథం బుధవారం డోర్నకల్‌కు చేరుకుంది. డోర్నకల్‌కు చేరుకున్న వెంటనే భక్తులు రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెయిన్‌రోడ్డు మీదుగా బయలు దేరగా.. మంగళహారతులు ఇచ్చి అడుగడుగునా జలాభిషేకం నిర్వహించారు. హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఈ రథాన్ని మండలంలోని అన్ని గ్రామాలు, తండాల మీదుగా ప్రయాణించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.







ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి

- ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు
- అభినందనలు తెలిపిన చైర్మన్ వరదారెడ్డి



దీక్షిత్ రెడ్డి, హాసిని, శివచరణ్, శివప్రియ, మణివర్దన్ రెడ్డి, శివ ప్రియ

హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో ఈ సారి కూడా జిల్లాలో, రాష్ట్రంలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు సంచలనం సృష్టించారు. తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. మొత్తం 600 మార్కులకు గాను సక్కర శివప్రియ 586, డి.దీక్షితారెడ్డి 586, ఎం.మనస్విని 585, మణివర్ధన్ 584, శివచరణ్ 584, వి.హాసిని 584 మార్కులు సాధించారు. ఇప్పటివరకు 23మందిపైగా విద్యార్థులు 580 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎస్ఆర్ విజయపతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణలో పెడుతూ ఒత్తిడి లేని వాతావరణంలో, క్రమశిక్షణ, సృజనాత్మతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. తమ విద్యాసంస్థల్లో పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్‌లో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ఒక బృహత్తర పై పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామన్నారు. ఈ అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

మరోసారి సత్తాచాటిన తేజస్వి



హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో తేజస్వి పాఠశాల విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో విజయదుందుభి మోగించారు. 590 మార్కులతో మేకల శ్రీనిత్య ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 600 మార్కులకు గాను ఎ.సాయిసిరి 586, పి.ఆహన్య, బి.గౌతమ్ క్రిస్ 584, జి.రిషిక, కె.శ్రీనిధి 583, అయేషా తబుసమ్, పి.హృతిక్ రెడ్డి 581, పి.శృతిక, జి.పవన్ విదేష్, డి.సబరీష్ 580 మార్కులు సాధించారు. 579 నుంచి 570 వరకు 46 మంది, 569 నుంచి 560 వరకు 44 మంది, 559 నుంచి 550 వరకు 50 మంది, 549 నుంచి 540 వరకు 61 మంది విద్యార్థులు తమ సత్తాచాటారు. 539 కంటే తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 251 మందితో నయీంనగర్, పోచమ్మకుంట, ప్రశాంత్ నగర్ బ్రాంచ్‌లలో జిల్లా స్థాయిలో అధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు పాఠశాల చైర్మన్ రేహూరి జెన్నారెడ్డి, పిల్లలమర్రి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ సంధ్య, జేపీ రావు, సహజ, రాజేందర్, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.



ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శివాని విద్యార్థులు

శివాని పాఠశాల విద్యార్థుల హవా

హనుమకొండ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) : ఎస్ఎస్‌సీ ఫలితాల్లో హనుమకొండలోని శివాని ఉన్నత పాఠశాల, బేబీ సైనిక్ స్కూల్ విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించారు. రుద్రోజు శ్రేష్ఠ 577, మర్థ దివిజ 569, అద్దె శ్రీనిత్య 553, అంచురి మనస్వి 551, కుంట మనోజ్ 546, భూపతి అశ్వితారెడ్డి 545, మైన సహస్ర రాగశ్రీ 543, పెద్దిరెడ్డి మణిదీప్ రెడ్డి 539, వల్లాల ప్రణవ్ 539, అలువాలద దీవన్ కుమార్ 538 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ టి.స్వామి, డైరెక్టర్లు జి.సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్, టి.రాజు ఎన్.రమేష్, ఎ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డితోపాటు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

త్రివేణి ప్రభంజనం

ఖమ్మం ఖానాపురం హవేలీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి. వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. 593, 590, 587, 586, 584, 583, 582, 581, 580మార్కులు సాధించారని తెలిపారు. 61మందికి 570 పైన, 200 మందికి 550కి, 680 మందికి 500లకు పైగా మార్కు లు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ, నీట్, జేఎస్‌వో, ఎన్‌ఎస్ఈ ఒలింపియాడ్ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా బోధన చేస్తున్నామన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధించామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్

షైన్ విద్యార్థుల విజయదుందుభి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ ఫలితాలలో షైన్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని షైన్ కళాశాలలో బుధవారం ఎస్ఎస్‌సీ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్‌లు పి.రాజేంద్రకుమార్, మూగల రమ, ఐఐటీ కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టుగుట్ట చైర్మన్ జె.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బి.ఆదిత్య దీక్షిత్‌కు 588, జి.జ్ఞానదీప్ 580, పి.హాసిని, మణికంఠ, రింషా జైనబ్‌లకు 579, సాయిశ్రీ 578, మణిచందనకు 577, కార్తీక, త్రిషికాపటేల్ 576, సంప్రీత్ 575, రాజేష్‌కు 574, సాధించారు. 23మందికి 570కి పైగా, 53 మందికి 560కి పైగా 92 మందికి 550, 371 మందికి 500పైగా మార్కులు సాధించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు జి.రాజ్‌కుమార్, పి.విశాల్, ప్రగతిరెడ్డి, కవితారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని

400 అడుగులలో చేపట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను ప్రతీ లబ్ధి దారుడు 400 అడుగులలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ధర్మసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్మాణం చేపట్టిన మోడల్ హౌజ్‌ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే , గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేశారన్నారు. రూ. 175 కోట్లతో నియోజకవర్గంలో ఇళ్లను నిర్మాణం చేపట్టబోతున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న మూడు సంవత్సరాలలో 18 నుంచి 20లక్షల వరకు ఇళ్ల నిర్మాణం చేయనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ పేద వాడికి ఇల్లును మంజూరు చేసి పేద ప్రజల సొంత ఇంటి కళను నెరవేస్తుందన్నారు. ఈ సంవత్సరం జనవరి 26న ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదగా నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.. క్యాతంపల్లి గ్రామంలో 130 ఇండ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా, రైతు భరోసా మంజూరు అయ్యాయని తెలిపారు. అధికారులు చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడానికి సన్న వడ్లకు బోనస్ రూ.500 చెల్లిస్తుందన్నారు. అలాగే 25 లక్షల మంది రైతులకు యేడాదిలో 21వేల కోట్ల రుణామాఫీ చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, తహసీల్దార్ సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, మండల నాయకులు నాగరాజు, నర్సింహరెడ్డి, రమేష్ శరత్ , మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ధర్మసాగర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ప్రారంభిస్తున్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

'భూ భారతి' పైలెట్ మండలంలో..

4,555 దరఖాస్తులు

500 అర్జీల పరిశీలన పూర్తి

ములుగు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందుకు గాను రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు మండలాలుగా ఎంపిక చేయగా.. వాటిలో ములుగు జిల్లా వెంకటాపూర్‌ను ప్రకటించింది. గతనెల 18న మంత్రులు సీతక్క, కొండా సురేఖతో కలిసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. మండలంలోని రైతులకు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు పెట్టుకోవాలని వారు సూచించారు. దీంతో అన్నదాతల నుంచి మంచి స్పందన లభించింది. బుధవారంతో దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. మండల వ్యాప్తంగా 4,555 దరఖాస్తులు వచ్చినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. వీటిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పాత పాసుపుస్తకాలు తీసుకుని కొత్త పాసుపుస్తకాలు (తెలంగాణ) ఇవ్వాలంటూ 900 మంది రైతులు అర్జీ పెట్టుకున్నట్టు తెలిపారు. అందులో సూమారు 500దరఖాస్తులు పరిశీలించామన్నారు. 2014కు ముందు కొనుగోలు చేసి కొత్త పాసు పుస్తకాలు తీసుకునేందుకు మరో 900 దరఖాస్తులు, అసైన్డ్ భూమిని తమ పేర్లపై ఎక్కించాలంటూ సూమారుగా 700, విరాసత్ కింద దరఖాస్తు చేసుకున్న వారు 600 మంది, సర్వే నంబర్లు తప్పుగా నమోదు అయ్యాయంటూ 100 మంది రైతులు, పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పులు, తల్లిందండ్రుల పేర్లు తప్పుగా ఉన్నాయంటూ 200 మంది రైతులు, ధరణిలో అప్లై చేసుకున్న వారు 600 మంది రైతులు, అన్ని రకాల దరఖాస్తులు కలిపి సూమారు 250 దరఖాస్తులు వచ్చాయని మండల రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం నుంచి 10మంది ఆర్ఐలు, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు ఆయా గ్రామాల రైతులకు నోటీసులు పంపి తదుపరి రోజు తమ తమ ఇళ్లకు వెళ్లి వారి ఎదుటే సమస్యలకు పరిష్కారం చూపుతారని, దరఖాస్తు పెట్టుకున్న రైతులు ఇళ్ల వద్ద అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలన్నారు.

వేసవి క్రీడా శిక్షణకు వేళాయె..

నేటి నుంచి జూన్ 6వరకు ప్రత్యేక శిబిరాలు

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మే 1వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో చేపట్టనున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో చేరడానికి 20 రోజులుగా విద్యార్థుల, చిన్నారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, ఏప్రిల్ 28తో గడువు ముగిసింది. దీనికి నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 1700మందికి పైగా విద్యార్థులు పలు క్రీడాంశాలలో శిక్షణతీసుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్‌కుమార్ వెల్లడించారు. డీఎస్ఏ ఆధ్వర్యంలో దాదాపు 37రోజులపాటు జేఎన్ క్రీడా మైదానం, జిల్లా పరిధిలోని వివిధ మండల కేంద్రాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించడానికి ఏర్పాట్లను పూర్తి చేసిందని చెబుతున్నారు.

కాగా, 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 14ఏళ్ల వయస్సు లోపు బాల బాలికలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చు. ప్రతీ రోజు ఉదయం 6నుంచి 9గంటల వరకు సాయత్రం 4నుంచి 6గంటల వరకు అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ అందిస్తారు. దాదాపుగా 20 క్రీడాంశాలలో నిర్వహించనున్న శిబిరంలో అత్యధికంగా అథ్లెటిక్స్, క్రికెట్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, కబడ్డీ క్రీడలో పాల్గొనేందుకు చిన్నారులు ఆసక్తి కనబర్చుతున్నారు. కాగా, శిబిరాలను కలెక్టర్ ప్రావీణ్య గురువారం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి Classifieds
Wanted Real Estate Health Beautician Jobs For Sale

WANTED

★ Wanted M.B.B.S. Lady Duty Doctor at Mamatha Maternity and Children Nursing Home, Narsampet, Warangal. Cell : 9440170371, 9849250064

AJW-237068

KALESHWARI INSTITUTE

★ Tuitions for Inter (Reg/Supply) for all Groups Advance Inter Course also Available. Tuitions for B.Tech, Diploma & Degree. Home Tuitions also available.Ph : 8125080314, 9032857572

AJW-237143

HONE TUTIONS

★ Maths లో Fails లా ? Inter 1st & 2nd Year only Two weeks లో pass అయ్యేవిధంగా Maths లో poor రా? Basics తో సహా నేర్పించబడును. సంప్రదించు: 8106805777, 7989078274

AJW-237171

పద్మశాలి మ్యారేజ్ బ్యూరో

★ దేశ, విదేశి సంబంధాలు, డాక్టర్లు, ఇంజనీర్లు ప్రభుత్వ ప్రైవేట్, వ్యాపారస్తుల సంబంధాలకు సంప్రదించండి. L.N. స్వామి A1 మటన్ షాప్ పైన, కుమార్‌పల్లి, హన్మకొండ. సెల్ : 98494 46791

AJW-6605

HOUSE FOR SALE

★ Near Kishanpura, Chaitanya Degree College Hanamkonda, Warangal Urban Ground floor 2 BHK and 1 BHK with 2200 Sq.ft, First & Second floor slab laid 2200 Sq.ft each floor and pent House 1030 Sq.ft slab laid total square feets 7630 per square feet 4000 INR. Strictly No Brokers Serious Enquires Only. Negotiable Please Contact : 7382963363

AJW-237175

ఉచిత కంప్యూటర్ శిక్షణ

★ ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లి, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply

AJW-6611

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, పట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677
9985411676
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

3+2 స్కీం కలదు

కార్మిక చట్టాలు.. కాగితాల్లోనే!

- వెట్టిచాకిరీకి గురవుతున్న శ్రమజీవులు
- అమలుకాని కనీస వేతనాలు
- పనిగంటలకు మించి విధులు

నేడు మేడే



హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : శ్రామిక ప్రజల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం మేడే. కార్మికులంతా అత్యంత ఉత్సాహంతో జరుపుకొనే దీక్షాదినం. ప్రపంచ కార్మికులంతా తమ హక్కుల కోసం పోరాటాలను ఉధృతం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి.. శ్రమ దోపిడీ నుంచి శాశ్వత విముక్తి కావాలన్న తమ ఆకాంక్షను, అంతిమ లక్ష్యాన్ని పునరుద్ఘాటించే రోజు. ఇందుకోసం ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారు. వారి అసమాన త్యాగఫలంగా వచ్చిందే మేడే. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. ప్రపంచ కార్మికులారా ఏకంకండీ అనే మార్క్స్, ఎంగెల్స్‌లు పిలుపునిచ్చారు. ఆ పిలుపునకు అనుగుణంగానే ఎన్నో దేశాల్లో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయి. మహత్తర అక్టోబరు విప్లవం ఫలితంగా తొలిసోషలిస్టు సమాజం ఏర్పడింది. ఆ తర్వాత అనేక దేశాలలో సోషలిస్టు విప్లవాలు, జాతీయ విముక్తి పోరాటాలు విజయవంతమయ్యాయి. కానీ ఇటీవల సోషలిజానికి తీవ్రమైన ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. కార్మికుల శ్రమ శక్తిని దోచుకోవడం ఎక్కువైంది. కార్మికులు, ఇతర శ్రామికులపై ఉక్కుపాదాన్ని మోపుతున్నారు. సంఘటిత.. అసంఘటిత రంగాల శ్రామికుల మొదలు.. మానసిక శ్రమ చేసే ఐటీ రంగ ఉద్యోగుల వరకు అందరికీ నేడు పని గంటల సమస్య ఏర్పడింది. కార్మికుల సంక్షేమానికి తెచ్చిన చట్టాలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. 1923లో మొదటి సారి భారత దేశంలో మేడేను పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటంతో అప్పటి నుంచి కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటి నుంచి మేడేను పాటిస్తున్నారు.

అన్నిరంగాల్లో శ్రమదోపిడీ..

అన్ని రంగాల్లో శ్రమ దోపిడీ కొనసాగుతూనే ఉంది. వ్యవసాయ, పారిశ్రామిక, విద్య, వైద్య తదితర రంగాల్లో కూలీలు, శ్రామికులు, ఉద్యోగులు వెట్టిచాకిరీ చేస్తున్నారు. కార్మిక చట్టాలున్నా అవి పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రైవేటు రంగ సంస్థల్లో కార్మికులు, ఉద్యోగులతో నిర్దేశిత పని గంటలకు మించి పని చేస్తున్నారు. ముఖ్యంగా ఐటీ రంగంలో ఎంతో మంది ఆడపిల్లలు, యువకులు పని చేస్తున్నారు. అసంఘటి రంగంలో ఈ శ్రమదోపిడీ మరీ ఎక్కువగా ఉంది. ఇటీవల ప్రభుత్వ కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోనూ కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. ఉదాహరణకు ఇంటర్మీడియట్ వ్యవస్థలో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికం. ప్రభుత్వ రంగంలో పని చేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోతోంది. విద్యా, వైద్య రంగాల్లో ప్రైవేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతోంది. వెనకటి స్కూళ్లు 10 నుంచి 14 గంటల వరకు పని చేసేవి. పిల్లలను ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు టీచర్లతో అడ్డగోలుగా పని చేయించుకుంటున్నాయి. ఇచ్చేది తక్కువ జీతమే అయినా 12 గంటలకు మించి పని చేయించుకుంటున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అసంఘటిత కార్మికులూ శ్రమదోపిడీని ఎదుర్కొంటున్నారు. కార్మికశాఖ అధికారులు దృష్టి పెట్టకపోవడంతో పరిశ్రమల యజమానులు కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. చిన్న, మధ్య, భారీ తరహా పరిశ్రమలన్నిటిలో కార్మికులు నిర్ణీత పని గంటలకన్నా ఎక్కువ సమయం విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఇటుకబట్టి కార్మికుల పరిస్థితి మరీ దయనీయం. వారు ఎండా, వానల్లో తడుస్తూ శ్రమిస్తున్నా వారికి ఇటుకబట్టీల యజమానులు తక్కువ కూలి ఇస్తున్నారు. ఇదేంటని అడిగితే మరుసటి రోజు పనిలోకి రానివ్వడం లేదు. ముఖ్యంగా ఇటుకబట్టీల్లో చిన్నపిల్లలతో పని చేయించడం మరీ దారుణం. ఒక పక్క బాలకార్మికాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్నా ఇటుకబట్టీల్లో ఇందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది.

దీనస్థితిలో వలస కార్మికులు

వలస కార్మికుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. పొట్టకూటి కోసం కుటుంబాలతో సహా ఉపాధి వెతుక్కుంటూ వచ్చిన వారికి పని దొరకడమే గగనమౌతున్న సమయంలో దొరికిన చోట వారు పని చేస్తుండగా.. ఇదే అదనుగా యజమానులు వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. తమ స్వస్థలాలకు తిరిగి వెంటనే వెళ్లలేనివీరు పని స్థలాల్లోనే తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకొని కూలీలుగా పని చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులే వీరిలో ఎక్కువ. ఎక్కడ భవన నిర్మాణాలు జరుగుతున్నా అక్కడికి వెళ్లి రోజువారీ కూలీలుగా చేరి రోజంతా చెమటోడుస్తున్నా వారికి చేతికివచ్చే కూలీ తక్కువే. నిర్మాణంలో ఉన్న భవనాల్లోనే టార్పాలిన్లు, ప్లాస్టిక్ రేకులతో తాత్కాలిక షెడ్లను వేసుకొని అందులోనే ఉంటూ రోజంతా శ్రమిస్తున్నారు. కూలీలకు పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించే విషయంలో కార్మిక శాఖ అధికారులు బిల్డర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఉపాధి హామీలో..

ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల పరిమాణం తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం శ్రమదోపిడీకి పాల్పడుతోంది. కూలీల దినసరి వేతనాన్ని పెంచుతున్నట్టు ప్రకటించినా వాస్తవానికి ఆ మేరకు అమలు కావడం లేదు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్మిక చట్టాల ప్రకారం రోజుకు సగటున రూ.300పైగా చెల్లించామని కేంద్రం చెబుతోంది. కానీ వాస్తవానికి సగటున రూ.271మాత్రమే కూలీలకు దక్కింది. తాజాగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉపాధి హామీ కూలీల రోజువారి వేతనాన్ని రూ.300 నుంచి రూ.307కు పెంచింది. ఈ నిర్ణయంతో ఒరిగేదేమీ లేదని కార్మిక సంఘాలు పెదవి విరుస్తున్నాయి. పేదలైన కూలీలకు మేలు జరగాలంటే పని రేటు పెంచి పని పరిమాణాన్ని తగ్గించాలని పేర్కొంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 15,27,523 మంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్నారు. వీరిలో హనుమకొండ జిల్లాలో 1,70,063, వరంగల్ జిల్లాలో 2,39,504, జనగామ జిల్లాలో 2,31,313 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2,41,166 మంది, మహబూబాబాద్ జిల్లాలో 4,63,513 మంది, ములుగు జిల్లాలో 1,81,946 మంది కూలీలు ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. వీరికి శ్రమకు దగ్గ ఫలితం దక్కడం లేదు. పని స్థలాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ పని చేయాల్సి వస్తోంది.

పరిశ్రమల్లో కార్మికులు..

ఉమ్మడి జిల్లాలో మధ్య, భారీ తరహా పరిశ్రమలు, చిన్న సూక్ష్మతరహా పారిశ్రామిక యూనిట్లలతో మొత్తం 1,95,208 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో 13,146 మంది పని చేస్తున్నారు. చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల్లో 1,82,062 మంది విధులు నిర్వహిస్తున్నారు. భారీ మధ్య తరహా పరిశ్రమల్లో హనుమకొండ జిల్లాలో 6,342 మంది, వరంగల్ జిల్లాలో 3,214 మంది, జనగామ జిల్లాలో 1,227 మంది, మహబూబాబాద్ జిల్లాలో 1,350 మంది, ములుగు జిల్లాలో 145 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 868 మంది పని చేస్తున్నారు. అలాగే చిన్న, సూక్ష్మతరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమల్లో హనుమకొండ జిల్లాలో 81,542 మంది, వరంగల్ జిల్లాలో 24,702 మంది, జనగామ జిల్లాలో 21,620 మంది, మహబూబాబాద్ జిల్లాలో 19,356 మంది, ములుగు జిల్లాలో 4762 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 19,356మంది పని చేస్తున్నారు. సంఘటిత రంగంలో పని చేస్తున్నా వీరు కూడా శ్రమదోపిడీకి గురవుతున్నారు. శ్రమకు తగ్గ వేతనం లభించడం లేదు. పని గంటలు కూడా ఎక్కువే. కార్మికశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేసి కార్మికుల పనిస్థితిగతులను, వారికి చెల్లిస్తున్న వేతనాల గురించి ఆరా తీయాల్సి ఉన్నా అలాంటిదేమీ కనిపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మానుకోట మునిసిపల్ కమిషనర్‌గా రాజేశ్వర్ బాధ్యతలు



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్‌గా టీ.రాజేశ్వర్ బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ 15 ఫిబ్రవరి 2024 నుంచి మునిసిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న నోముల రవీందర్ ఏప్రిల్ 30తో పదవీవిరమణ పొందారు. ఆయన స్థానంలో మానుకోట మునిసిపల్ కమిషనర్‌గా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్‌గా పని చేస్తున్న రాజేశ్వర్‌కు పోస్టింగ్ ఇస్తూ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) టీకే.. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మానుకోట మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్‌గా రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు.

'టెన్త్'లో ఫస్ట్

పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానం



పత్తిపాక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, హెచ్ఎం కిషన్‌నాయక్, ఉపాధ్యాయుల విజయానందం



అభిలాష్,



టి.షమిత



మనస్వని



రిజ్వానా



ఖజీమ్



పరమేశ్వరి

- 8,184 మందికి 8,126 (99.29 శాతం) మంది ఉత్తీర్ణత
- బాలికలు 99.39 శాతం, బాలురు 99.20 శాతం పాస్
- సత్ఫలితాలిచ్చిన 120 రోజుల ప్రత్యేక తరగతుల ప్రణాళిక
- విద్యాశాఖాధికారులను అభినందించిన కలెక్టర్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో 99.29శాతం ఉత్తీర్ణతతో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ(ప్రథమ స్థానం)లో నిలిచింది. గత ఏడాది 94.62శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 12వ స్థానంలో ఉండగా, ఈ సారి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ప్రత్యేక చొరవతో జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి 120రోజుల ప్రత్యేక తరగతులతో సత్ఫలితాలు వచ్చాయి. తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్రంలో 33జిల్లాల్లో మానుకోట మొదటి స్థానంలో నిలిచింది. మహబూబాబాద్ జిల్లాగా ఆవిర్భావం నాటి నుంచి స్టేట్ టాపర్‌గా నిలవడం ఇదే ప్రథమం.

పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వరకు జరిగాయి. గత విద్యాసంవత్సరంలో గ్రే డింగ్ పాయింట్లు ఇవ్వగా, ఈసారి కొత్త మార్కులతో గ్రేడ్‌లు ప్రకటించారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠ శాలలు 204 ఉండగా, వాటిల్లో ఎస్సెస్సీ వార్షిక పరీక్షలకు 8,184మంది పరీక్షలకు హాజరు కాగా, 8,126మంది (99.29)శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 4,229మంది పరీక్షలు హాజరు కాగా, 4,195 మంది (99.20) శాతం ఉత్తీర్ణత, బాలికలు 3,955మంది పరీక్ష లకు హాజరుకాగా, 3,931మంది (99.39) శాతం ఉత్తీర్ణత సాధించి మహబూబాబాద్ జిల్లా రాష్ట్రం లోని 33 జిల్లాల్లో ప్రథమ స్థానంలో నిలిపారు.

జిల్లా ఏర్పాటు నుంచి రాష్ట్ర స్థాయిలో ఇలా..

తెలంగాణ రాష్ట్రంలో పాలన సౌలభ్యం కోసం నాటి ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయగా. 2016 అక్టోబరులో మహబూబాబాద్ నూతన జిల్లాగా ఆవిష్కృతమైంది. నాటి నుంచి ఎస్సెస్సీ ఫలితాల్లో మానుకోట జిల్లా రాష్ట్రస్థాయిలో పెరుగుతూ, తగ్గుతూ వస్తోంది. తాజాగా వెల్లడైన పది ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలతో అ గ్రస్థానంలో నిలిచింది. మహబూబాబాద్ జిల్లాగా ఏర్పడి న 2016-17 విద్యాసంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలో 22వ స్థానంలో నిలువగా, 2023-24 ఫలితాల్లో 12వ స్థానంలో నిలువగా తాజాగా ప్రకటించిన 2024-25 ఫలితాల్లో తెలంగాణలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.

కలెక్టర్ ప్రత్యేక చొరవతో..

మహబూబాబాద్ జిల్లాలో పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సా ధించేందుకు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గురుకులాలకు ప్రత్యేకాధికారులు నియమించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా విద్యాశాఖ ద్వారా ప్రత్యేక ప్రణాళికలు రచించి, 120 రోజుల పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వ హించేలా చర్యలు తీసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టి పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేశారు.



కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోలను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి, అధికారులు

162 సర్కార్ బడుల్లో వంద శాతం..

మహబూబాబాద్ జిల్లాలో అన్ని కేటగిరీల ఉన్నత పాఠశాలలు 201 ఉండగా వాటిల్లో కేజీబీవీలు 14, మోడల్ స్కూల్స్ 05, జడ్పీ హైస్కూల్స్ 75, ఆశ్రమ 12, బీసీ వెల్ఫేర్ 05, ప్రైవేట్ 41, మైనార్టీ 01, సోషల్ వెల్ఫేర్ 05, ట్రైబల్ వెల్ఫేర్ 04 పా వెరసీ 162 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఎక్కువ మంది విద్యార్థులు 600 మార్కులకుగాను 500 మార్కుల కంటే ఎక్కువగా సాధించడం విశేషం. కాగా, మహబూబాబాద్ మోడల్ స్కూల్‌లో వి.అభిలాష్ 582 మార్కులు, టి.షమిత 569, సీహెచ్.అక్షయ 567 మార్కులు గడించారు. కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థినీ కె.మనస్వినీ 581, వివేకావర్ధిని పాఠశాల విద్యార్థిని రిజ్వానా 581 మార్కులు సాధించారు. గార్లలోని విశ్వశాంతి విద్యాలయ విద్యార్థి ఎస్కే. ఖజీమ్ 580 మార్కులు పొందారు. గూడూరు మండలం తీగలవేణి హైస్కూల్ విద్యార్థినీ పరమేశ్వరీ 579 మార్కులు సాధించారు. అలాగే అత్యధికంగా బయ్యారం, చిన్నగూడూరు, గంగారం, కొత్తగూడ మండలాలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. అతి తక్కువగా నెల్లికుదురు మండలం 96.93 శాతం సాధించింది.

విద్యా శాఖ అధికారులను అభినందించిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లో నిలిపిన జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పోలను కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేందుకు జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయుల కృషి మరువలేనిదన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఒరవడిని కొన సాగిస్తూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు.

కలెక్టర్ చొరవతో రాష్ట్రంలో అగ్రస్థానం

ఏ. రవీందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి



కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ప్రత్యేక చొరవతో పదో తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. వార్షిక పరీక్ష లకు ముందు ప్రత్యేక కార్యాచరణతో 120 రోజుల పాటు ఉదయం, సాయం త్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి.. విద్యలో వెనుకబడ్డ విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించి, అత్యుత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేశాం. కలెక్టర్ ప్రతీరోజు జిల్లాలోని ఒక పాఠశాలను సందర్శించి, విద్యార్థుల విద్యాపురోగతిని పరిశీలించి ఎప్పటికప్పుడు సబ్జెక్టు ఉపాధ్యా యులకు తగు సూచనలు చేశారు. జిల్లా విద్యాశాఖ ద్వారా ప్రత్యేకంగా త యారు చేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందించి వార్షిక పరీ క్షలకు సిద్ధం చేశారు. వార్షిక పరీక్షల తరహాలో ప్రతీరోజు ఒక సబ్జెక్టుపై పరీక్షను నిర్వహిస్తూ వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో అత్యధిక మా ర్కులు పొందేలా ఉపాధ్యాయులు కృషి చేశారు.

ప్రజా ప్రభుత్వంలోనే తొర్రూరు అభివృద్ధి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దచెరువు వద్ద పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ హయాంలోనే తొర్రూరు మునిసిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మునిసిపా లిటీగా తీర్చిదిద్దుతామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తొర్రూరు పెద్దచెరువు వద్ద మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం కోసం రూ. 3.50 లక్షల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొదట కట్టమైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో మునిసిపల్ కార్యాలయ నిర్మాణం, డ్రైనేజీల రిపేర్లు, అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లు, తదితర పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, హరిప్రసాద్, సోమేశ్వర్‌రావు, సంతోష్, సోమ రాజశేఖర్, రాంచంద్రయ్య, సురేందర్ రెడ్డి, సోమన్న, శ్రావణ్, భిక్షం, దొంగరి రేవతిశంకర్, రవి పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

తొర్రూరు రూరల్, (ఆంధ్రజ్యోతి) : ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. అమ్మాపురంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన కంఠమహేశ్వరస్వామి వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తన వంతుగా ఎల్లప్పుడు సహకరిస్తానని చెప్పారు. కంఠమహేశ్వరుడి ఆశీస్సులతో అన్నివిధాలుగా అభివృద్ధి జరగాలని కోరారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన విజ్ఞప్తులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మిషన్ భగీరథ ఎస్ఈ కరుణాకర్ రెడ్డి, ఈఈ కృష్ణారెడ్డి, రామాంజనేయులు, డీఈ శ్రీనివాస్, అనూష, అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సోమేశ్వర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, అశోక్‌రెడ్డి, మేరుగు మల్లేశం, తూనం శ్రావన్, మహేందర్, గట్టు నవీన్‌గౌడ్, మార్క శ్రీనివాస్‌గౌడ్, మాచర్ల అనిల్‌గౌడ్, శ్రీనివాస్, అచ్చిరెడ్డి, జగన్, మహిబూబ్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి

మహబూబాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం మహాత్మా శ్రీబసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్లర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో, అధికారులు నర్సింహాస్వామి, శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణరెడ్డి, మరియన్న, వీరన్న, సురేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ విగ్రహ ఏర్పాటుకు..

గంధంపల్లిలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కనకయ్య



గంధంపల్లిలో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఇందిరాగాంధీ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం బయ్యారం మండలం గంధంపల్లిలో బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పాలన కొన సాగిస్తుంటే ప్రతిపక్షాలు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. నాయకులు మునలయ్య, ప్రవీణ్ నాయక్, రాము నాయక్, సురేష్, రవి, రాంబాబు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తడిసిన ధాన్యం



చిన్ననాగారంలో తడిసిన ధాన్యం

ఇనుగుర్తి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలో బుధవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఆకస్మికంగా కురిసిన వర్షంతో చిన్ననాగారంలో రైతుల ధాన్యం తడిచిపోయింది. వడ్ల కొనుగోలు కేంద్రంలో స్థలం సరిపోకపోవడంతో ఓ రైస్‌మిల్లు సమీపంలో సుమారు 40 మంది రైతులు ధాన్యం పోసుకున్నారు. టార్పాలిన్లు కప్పుకున్నప్పటికీ వర్షం నీటి వరదతో అడుగుభాగంలో ధాన్యం తడిచిపోయింది. దీంతో కర్షకులు నష్టపోయారు.

ఆరు దశాబ్దాల కార్మిక సంఘాలు

- మార్కెట్ కేంద్రంగా యూనియన్ల ఆవిర్భావం
- 'మేడే'కు సిద్ధమవుతున్న కేసముద్రం
- నేడు కార్మికుల ర్యాలీలతో హోరెత్తనున్న మార్కెట్ రోడ్

కేసముద్రం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోనే ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా పేరున్న కేసముద్రంలో ఇక్కడి వ్యవసాయ మార్కెట్ ఆవిర్భావంతోనే కార్మిక సంఘాల ప్రస్థానం మొదలైంది. మార్కెట్ ఏర్పాటైన 1965 నుంచే ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న కార్మిక సంఘాలు తమ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. ఆయా పార్టీల అనుబంధ సంఘాల జెండాల నీడలో ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్మికవర్గాలు సిద్ధమవుతున్నాయి. ఇక్కడి కార్మిక సంఘాలు ఈ ఉత్సవాలను పోటాపోటీగా నిర్వహిం చనున్నాయి. కొద్దిరోజులుగా ఆయా సంఘాల ఆధ్వర్యంలోని మేడేను విజయవంతం చేయాలని కరపత్రాలు, పోస్టర్ల ఆవిష్కరణలు చేశారు. కేస ముద్రం మార్కెట్‌రోడ్‌లో రోడ్డు వెంట అరుణతోరణాలతో అలంకరించి, సంఘాల జెండా గద్దెలకు రంగులు వేస్తున్నారు. ఇక్కడి కార్మిక సంఘాలు, వాటి అనుబంధ సంఘాల కార్మికుల నినాదాల నడుమ పతాకావిష్కరణ లు, డప్పుచప్పుళ్లు, భారీ ర్యాలీలతో మార్కెట్‌రోడ్ హోరెత్తనుంది.



కేసముద్రంలో మేడే కోసం జెండా గద్దెకు రంగులు వేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

కేసముద్రంలో కార్మిక సంఘాల ప్రస్థానం..

కేసముద్రంలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటైన 1965 నాటి నుంచి 1977లో ప్రస్తుత కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ నాయకుడు దొడ్డ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) మొట్టమొదటిసారిగా ఏర్పాటైంది. 1986లో కోరుకొండపల్లికి చెందిన దివంగత నేత బి.ధర్మన్న ఆధ్వర్యంలో సీపీఐ అనుబంధ సంఘం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జెట్టి రాజన్న తొలిసారి మండల కార్యదర్శిగా ఏర్పాటైంది. ఈ సంఘం ఏర్పాటైన కొద్దినెలలకే ఆకారపు కట్టమల్లు ఆధ్వర్యంలో సీపీఎం అనుబంధ సీఐటీయూ, 1990లో శివారపు శ్రీధర్ ఆధ్వర్యంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ అనుబంధ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్‌యూనియన్స్ (ఐఎఫ్‌టీయూ)ను మిల్లు డ్రైవర్లతో ఏర్పాటు చేశారు. 2015లో ఎంసీపీఐ (యూ) అనుబంధ ఏఐసీటీయూను కంచ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆయా సంఘాల పరిధిలో గుమస్తాలు, హమాలీ వర్కర్స్, బండ్ల హమాలీలు, గ్రానైట్ క్వారీ, భవన నిర్మాణ కార్మిక, ట్రాన్స్‌పోర్ట్ కార్మిక, సివిల్ సప్లయీస్ హమాలీ, మిల్లు డ్రైవర్స్, పేయింటింగ్ వర్కర్స్, ట్రాక్టర్, వ్యాన్ డ్రైవర్స్, మధ్యాహ్న భోజన కార్మిక, దడువాయి, అంగన్‌వాడీ, ఐకేపీ సీఏలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, రిక్షా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకున్నాయి. ఆయా సంఘాల్లో 3వేల మంది వరకు సభ్యులున్నారు. వీరేకాకుండా బీహార్ నుంచి వలస వచ్చిన 400లకుపైగా కార్మికులు కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొననున్నారు.

మేడే సందర్భంగా వివిధ కార్మిక వాటి అనుబంధ సంఘాలతో డప్పుచప్పుళ్లతో ర్యాలీలు నిర్వహిస్తూ కేసముద్రం మార్కెట్‌రోడ్ ఎర్రజెండాలతో కళకళలాడనుంది.

మేడే ఎందుకు వచ్చింది?


అమెరికా దేశం చికాగో నగరంలోని కార్మికులు రోజుకు 10 గంటల పని విధానాన్ని రద్దు చేసి ఎనిమిది గంటల పని కల్పించాలని 1886, మే, 1న ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమంలో పోలీసు కాల్పుల్లో పదుల సంఖ్యలో కార్మికులు మృతి చెందారు. ఇది కార్మిక హక్కుల చరిత్రలో కీలకమైన మలుపు. ఈ ఘటనతో కార్మిక సంఘాలు బలపడడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా 8గంటల పని విధానం అమలులోకి వచ్చింది. మానవ, కార్మిక హక్కుల కోసం జరిగిన గొప్ప ఉద్యమంగా చికాగో పోరాటం చరిత్రలో నిలిచిపోయింది. కార్మిక ఉద్యమాల త్యాగానికి గుర్తుగా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

కార్మికుల్లో పోరాట స్ఫూర్తిని మేడే నింపుతుంది

శివారపు శ్రీధర్, మిల్, హమాలీవర్కర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేసముద్రం



కార్మికుల హక్కుల సాధన కోసం పోరాట స్ఫూర్తిని మేడే నింపుతుంది. నాలుగు లేబర్ కోడ్‌లతో హక్కులను హరించి వేస్తున్న ప్రభుత్వాలతో కార్మికులు సంఘటితమై పోరాడుతూనే ఉన్నారు. మేడేతో కార్మికులు ఐకమత్యంతో బలోపేతమై నిర్మాణాత్మక ఉద్యమాలకు సిద్ధమవుతారు.



ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి

- ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు
- అభినందనలు తెలిపిన చైర్మన్ వరదారెడ్డి



దీక్షిత్ రెడ్డి | హాసిని | శివచరణ్ | శివప్రియ | మణివర్ధన్ రెడ్డి | శివ ప్రియ

హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో ఈ సారి కూడా జిల్లాలో, రాష్ట్రంలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు సంచలనం సృష్టించారు. తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. మొత్తం 600 మార్కులకు గాను సక్కర శివప్రియ 586, డి.దీక్షితారెడ్డి 586, ఎం.మనస్విని 585, మణివర్ధన్ 584, శివచరణ్ 584, వి.హాసిని 584 మార్కులు సాధించారు. ఇప్పటివరకు 23మందిపైగా విద్యార్థులు 580 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎస్ఆర్ విజయపతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణలో పెడుతూ ఒత్తిడి లేని వాతావరణంలో, క్రమశిక్షణ, సృజనాత్మతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. తమ విద్యాసంస్థల్లో పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్‌లో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ఒక బృహత్తర మైన పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామన్నారు. ఈ అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

మరోసారి సత్తాచాటిన తేజస్వి



హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో తేజస్వి పాఠశాల విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో విజయదుందుభి మోగించారు. 590 మార్కులతో మేకల శ్రీనిత్య ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 600 మార్కులకు గాను ఎ.సాయిసిరి 586, పి.ఆహన్య, బి.గౌతమ్ క్రిస్ 584, జి.రిషిక, కె.శ్రీనిధి 583, అయేషా తబుసమ్, పి.హృతిక్ రెడ్డి 581, పి.శృతిక, జి.పవన్ విదేష్, డి.సబరీష్ 580 మార్కులు సాధించారు. 579 నుంచి 570 వరకు 46 మంది, 569 నుంచి 560 వరకు 44 మంది, 559 నుంచి 550 వరకు 50 మంది, 549 నుంచి 540 వరకు 61 మంది విద్యార్థులు తమ సత్తాచాటారు. 539 కంటే తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 251 మందితో నయీంనగర్, పోచమ్మకుంట, ప్రశాంత్ నగర్ బ్రాంచ్‌లలో జిల్లా స్థాయిలో అధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు పాఠశాల చైర్మన్ రేవూరి జెన్నారెడ్డి, పిల్లలమర్రి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ సంధ్య, జేపీ రావు, సహజ, రాజేందర్, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.



ఎస్ఎస్‌సి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శివాని విద్యార్థులు

సత్తాచాటిన శివాని పాఠశాల

హనుమకొండ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) : ఎస్ఎస్‌సీ ఫలితాల్లో హనుమకొండలోని శివాని ఉన్నత పాఠశాల, బేబీ సైనిక్ స్కూల్ విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించారు. రుద్రోజు శ్రేష్ఠ 577, మర్ధ దివిజ 569, అద్దె శ్రీనిత్య 553, అంచురి మనస్వి 551, కుంట మనోజ్ 546, భూపతి అశ్వితారెడ్డి 545, మైన సహస్ర రాగశ్రీ 543, పెద్దిరెడ్డి మణిదీప్ రెడ్డి 539, వల్లాల ప్రణవ్ 539, అలువాలద దీవన్ కుమార్ 538 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ టి.స్వామి, డైరెక్టర్లు జి.సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్, టి.రాజు ఎన్.రమేష్, ఎ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డితోపాటు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

త్రివేణి ప్రభంజనం

ఖమ్మం ఖానాపురం హవేలీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి. వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. 593, 590, 587, 586, 584, 583, 582, 581, 580మార్కులు సాధించారని తెలిపారు. 61మందికి 570 పైన, 200 మందికి 550కి, 680 మందికి 500లకు పైగా మార్కు లు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ, నీట్, జేఎస్‌వో, ఎన్టీఎస్ఈ ఒలింపియాడ్ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా బోధన చేస్తున్నామన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధించామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్

షైన్ విద్యార్థుల విజయదుందుభి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ ఫలితాలలో షైన్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని షైన్ కళాశాలలో బుధవారం పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగల రమ, ఐఐటీ కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టుగుట్ట చైర్మన్ జె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా బి.ఆదిత్య దీక్షిత్‌కు 588, జి.జ్ఞానదీప్ 580, పి.హాసిని, మణికంఠ, రింషాజైనబ్‌లకు 579, సాయిశ్రీ 578, మణిచందనకు 577, కార్తీక, త్రిషికాపటేల్ 576, సంప్రీత్ 575, రాజేష్‌కు 574, సాధించారు. 23మందికి 570కి పైగా, 53 మందికి 560కి పైగా 92 మందికి 550, 371 మందికి 500పైగా మార్కులు సాధించారని తెలిపారు, కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు జి.రాజ్‌కుమార్, పి.విశాల్, ప్రగతిరెడ్డి, కవితారాణి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



పదవీ విరమణ పొందిన ఏఎస్సైలను సన్మానిస్తున్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

నలుగురు ఏఎస్సైలు, ఓ హెడ్ కానిస్టేబుల్ పదవీ విరమణ

- ఘనంగా సత్కరించిన ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఏఎస్సైలు, ఓ హెడ్ కానిస్టేబుల్ బుధవారం పదవీవిరమణ పొందారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీవిరమణ పొందిన ఏఎస్సైలు పెద్దిరెడ్డి రమేష్ (మహబూబాబాద్ రూరల్), భూక్య కిషన్ (జిల్లా స్పెషల్ బ్రాంచ్), సోమ కుమారస్వామి (కొత్తగూడ), స్వర్ణపాక పాపయ్య (గంగారం), మహ్మద్ అహ్మద్ (డీసీఆర్బీ మహబూబాబాద్)లను ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ శాలువాతో సత్కరించి, మెమోంటోలను బహూకరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీవిరమణ పొందిన అధికారులు తమ జీవితంలో ముఖ్యమైన భాగాన్ని పోలీస్‌శాఖకు అంకితం చేశారనికొనియాడారు. కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతిరావు, గంద్రాతి మోహన్, విజయ్‌ప్రతాప్, సీఐలు నరేందర్, సర్వయ్య, సత్యనారాయణ, ఆర్ఐలు నాగేశ్వర్‌రావు, అనిల్ తోపాటు కుటుంబసభ్యులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

యాసంగి ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యం

- పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగి ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుంచి రబీ ధాన్యం సేకరణపై బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న పది, పదిహేను రోజుల్లో జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల సంబంధిత శాఖల అధికారులందరూ ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నిస్థాయిల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది 15 రోజులు కష్టపడి పని చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతీరైతు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందేందుకు పూర్తి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ రైతుకు కూడా ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వీలైనంతా త్వరగా గోదాములకు ధాన్యం తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలన్నారు. ఏదైనా సమస్య వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు వివిధ కారణాలతో హెచ్ఎన్‌టీ, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యాన్ని నూకలు ఎక్కువగా అవుతున్నాయన్న సాకుతో సకాలంలో మిల్లర్ల వద్ద ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం లేదని, అలాగే క్వింటాకు 5నుంచి 6 కేజీల తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయొద్దని ఆదేశించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డీఎస్‌చౌహాన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో మే 15 వరకు అత్యంత ముఖ్యమైన కాలమని, ఈ సమయం మొత్తం అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధికారులు మధుసూదనరాజు, సుబ్బారావు, కృష్ణవేణి, ప్రేమ్ కుమార్,వెంకటేశ్వర్లు, మరియన్న, విజయనిర్మల, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సుధాకర్‌కు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు

- శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ చేతులమీదుగా అందజేత



పిల్లి సుధాకర్‌కు అవార్డును ప్రదానం చేస్తున్న తల్లి శంకరమ్మ, నిర్వాహకుడు దరువు అంజన్న

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి) : మానుకోట పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, పూర్వ జేఏసీ కో కన్వీనర్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ మల్లా రెడ్డి గార్డెన్స్‌లో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'నింగినేల మేము సైతం' ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వేడుకల్లో సుధాకర్ శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో మహబూబాబాద్ ప్రాంతంలో తెలంగాణ జేఏసీలో కోకన్వీనర్‌గా ఉన్న సుధాకర్ గల్లీ నుంచి ఢిల్లీ వరకు మిలిటెంట్ తరహా ఉద్యమాలు నిర్వహించి ప్రత్యేక రాష్ట్ర సాధనోద్య మంలో క్రియాశీలకంగా పని చేశారు. సకలజనుల సమ్మె, సాగరహారం, మిలియన్ మార్చ్, వంటవార్పు, రైలురోకో అనేక ఉద్యమాల్లో పనిచేసి జైలు జీవితం గడిపారు. ఆయన్ను గుర్తించి శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డును ప్రకటించి తల్లి శంకరమ్మ, నిర్వాహకులు దరువు అంజన్న చేతుల మీదుగా సుధాకర్‌కు అవార్డును ప్రదానం చేశారు. తనకు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు దక్కడం ఎంతో గర్వకారణంగా ఉందని సుధాకర్ తెలిపారు.



మాట్లాడుతున్న సీపీఐ మాజీ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి

కేసులను కాంగ్రెస్ సర్కార్ ఎత్తి వేయాలి

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ పాలనలో ప్రజాసమస్యలపై పోరాడిన వారిపై పెట్టిన కేసులను కాంగ్రెస్ సర్కార్ ఎత్తివేయాలని సీపీఐ మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమానికి బాసటగా నిలిచిన సీపీఐ నాయకులపై పోలీసులు పెట్టిన కేసులో బుధవారం మానుకోట కోర్టుకు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే వారికి మద్దతుగా నిలిచిన సీపీఐ నాయకులపై అక్రమ కేసులు బనాయించారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని, ఆ కేసులను వెంటనే ఎత్తి వేయాలని కోరారు. పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, ఎమ్డీ. మహమూద్, శంకర్, ప్రవీణ్, మల్లికార్జున్, షంషీర్, పద్మ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఎన్ఎం మృతి

నర్సింహులపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ఉన్న ఓ ఏఎన్ఎం గుండెపోటుతో మృతి చెందిన సంఘటన నర్సింహులపేట మండలం పెద్దనాగారం పల్లె దవాఖానాలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. దంతాలపల్లి పీహెచ్‌సీ పరిధిలో పెద్దనాగారం పల్లె దవాఖానాలో కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం బంటు ఈవ (58) విధి నిర్వహణలో భాగంగా బుధవారం విధులు హాజరైన గంట వ్యవధిలోనే ఛాతిలో నొప్పంటూ కిందపడిపోయింది. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం 108 వాహనంలో తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందింది. మృతురాలు గత నవంబరు మాసంలో ఉద్యోగ విరమణ పొందనున్నారు.

చికిత్స పొందుతూ మహిళ..

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతూ పురుగుల మందుతాగిన మహిళ మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఎర్రం కల్యాణి (29)కి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు పుట్టినప్పటి నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయారు. దీంతో భర్త ప్రసాద్‌తో కలసి మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ఎవరూ లేని సమయంలో ఏప్రిల్ 19వ తేదీ సాయంత్రం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబసభ్యులు వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం సాయంత్రం కల్యాణి మృతి చెందింది. మృతురాలి మేనత్త మార్క సావిత్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రెయినేజీలో పడి యాచకుడి మృతి

కురవి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కురవి శ్రీవీరభద్రస్వామి దేవాలయ సమీపంలో డ్రైనేజీలో పడి దారావత్ వీరన్న (37) అనే యాచకుడు మృతి చెందాడు. ఏఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం. వీరన్న గత 9 ఏళ్లుగా భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సూర్యాపేట జిల్లా దేవులాతండా గ్రామానికి చెందిన వీరన్న మంగళవారం రాత్రి డ్రైనేజీలో పడిపోయాడని అన్నారు. ఆ సమయంలో ఎవరూ గమనించకపోవడంతో మృతి చెందాడని ఏఎస్సై తెలిపారు.

'ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయండి'

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో కేంద్రప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. మానుకోటలో బుధవారం ప్రజా సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, లంబాడ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు బీమానాయక్, లంబాడ హక్కుల పోరాట సమాఖ్య రాష్ట్ర కోకన్వీనర్ భూక్య శ్రీనివాస్, నిరుద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కర్రె రమేష్, డీఎస్ఎఫ్ఐ నాయకుడు సూర్యప్రకాశ్‌పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి అన్నారు. మహబూబాబాద్‌లో తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు అక్షయ తృతీయను పురస్కరించుకుని జిల్లా బాలల సంరక్షణ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టంపై బుధవారం ర్యాలీ నిర్వహించారు. కమిటీ సభ్యులు పరికిపండ్ల అశోక్, డేవిడ్, నరేష్, వీరన్న, రమేష్, వెంకన్న, వెంకటేష్, ప్రభు, సరోజ, సాయి, మహేశ్వరి, అరుణ, సంధ్య, హిమబిందు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



WANTED

★ Wanted M.B.B.S. Lady Duty Doctor at Mamatha Maternity and Children Nursing Home, Narsampet, Warangal. Cell : 9440170371, 9849250064

AJW-237068

KALESHWARI INSTITUTE

★ Tuitions for Inter (Reg/Supply) for all Groups Advance Inter Course also Available. Tuitions for B.Tech, Diploma & Degree. Home Tuitions also available.Ph ; 8125080314, 9032857572

AJW-237143

HONE TUTIONS

★ Maths లో Fails లా ? Inter 1st & 2nd Year only Two weeks లో pass అయ్యేవిధంగా Maths లో poor రా? Basics తో సహా నేర్పించబడును. సంప్రదించు: 8106805777, 7989078274

AJW-237171

పద్మశాలి మ్యారేజ్ బ్యూరో

★ దేశ, విదేశీ సంబంధాలు, డాక్టర్లు, ఇంజనీర్లు ప్రభుత్వ ప్రైవేట్, వ్యాపారస్తుల సంబంధాలకు సంప్రదించండి. L.N. స్వామి A1 మటన్ షాప్ పైన, కుమార్‌పల్లి, హన్మకొండ. సెల్ : 98494 46791

AJW-6605

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు. పట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

HOUSE FOR SALE

★ Near Kishanpura, Chaitanya Degree College Hanamkonda, Warangal Urban Ground floor 2 BHK and 1 BHK with 2200 Sq.ft, First & Second floor slab laid 2200 Sq.ft each floor and pent House 1030 Sq.ft slab laid total square feets 7630 per square feet 4000 INR. Strictly No Brokers Serious Enquires Only. Negotiable Please Contact : 7382963363

AJW-237175

ఉచిత కంప్యూటర్ శిక్షణ

★ ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లి, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply

AJW-6611

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677
9985411676
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

3+2 స్కీం కలదు

సదా మీ సేవలో

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!



ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

బ్రాంచ్ మేనేజర్ ఖమ్మం

మహబూబాబాద్ (ఏ.సీ.ఓ) 9985432327
మహబూబాబాద్ (ఎస్.ఆర్) 9491825628
తొర్రూర్. (ఎస్.ఆర్) 8500585626
డిప్యూటి సర్క్యులేషన్ మేనేజర్, ఖమ్మం 9985411350